

రామన్నపేట : బోగారంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న హైకోర్టు జడ్జి కూనూరు లక్ష్మణ్‌గౌడ్



చౌటుప్పల్‌లో రావణ దహనం కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు తదితరులు



భూదాన్‌పోచంపల్లి : రావణ దహనం కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మీశ్రీనివాస్



ఆత్మకూరు(ఎం) సాయిబాబా ఆలయంలో జమ్మిచెట్టుకు పూజలు చేస్తున్న ఆలయ పూజారి

# సంబురంగా దసరా వేడుకలు

జిల్లావ్యాప్తంగా సోమవారం విజయ దశమి వేడుకలను సంబురంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఉదయం నుంచే ఆయా గ్రామాల్లో ప్రజలు నూతన వస్త్రాలను ధరించి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం జమ్మి చెట్ల వద్ద శమీ పూజలు చేశారు. పటాకులు కాల్చి ఆనందం పంచుకున్నారు. ఒకరికొకరు అలాయ్ బలాయ్ చేసుకుని జమ్మి ఆకును ఇచ్చిపుచ్చుకున్నారు. భువనగిరిలోని బ్రహ్మంగారి ఆలయం, అర్బన్‌కాలనీతోపాటు పలు కాలనీల్లో జరిగిన దసరా వేడుకల్లో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పాల్గొని పూజలు చేశారు. ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రామన్నపేట మండలం బోగారంలో హైకోర్టు జడ్జి కూనూరు లక్ష్మణ్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

–నమస్తేతెలంగాణ నెట్‌వర్క్, అక్టోబర్ 24



భువనగిరి కలెక్టరేట్ : తాజ్‌పూర్‌లో జాతీయజెండా ఎగురవేస్తున్న గ్రామస్తులు



గుండాల : పాచిల్లలో పూజలు చేస్తున్న సర్పంచ్ రేఖాయాదగిరి, గ్రామపంచాయతీ పాలకవర్గం



తుర్కపల్లి : వెంకటాపురంలో శమీ పూజలో పాల్గొన్న గ్రామస్తులు

# దుర్గామాత ఊరేగింపు



ఆత్మకూరు(ఎం) దుర్గామాత విగ్రహం వద్ద పూజలు చేస్తున్న భక్తులు

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహానికి మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి వీర్లచెరువులో నిమజ్జనం చేశారు. సర్పంచ్ జన్నాయికోడ నగేశ్, ఎంపీటీసీ యాస కవిత, ఉప సర్పంచ్ నవ్య, ఆలయ కమిటీ చైర్మన్ పొన్నగాని జహంగీర్‌గౌడ్, వార్డుసభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రమణేశ్వరాలయంలో..

భువనగిరి కలెక్టరేట్ : సిద్ధదాత్రీ దేవి అనుగ్రహంతో సకల సిద్ధులు కలుగుతాయని సిద్ధగురు రమణానంద మహర్షి అన్నారు. మండలంలోని నాగిరెడ్డిపల్లిలో గల రమణేశ్వరంలో దేవీ నవరాత్రోత్సవాల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని పూజిస్తే సకల శుభాలు, అష్టైశ్వర్యాలు కలుగుతాయని పేర్కొన్నారు. అనంతరం తీర్థప్రసాద వితరణ, మహాన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.



రమణేశ్వరంలో అమ్మవారికి పూజలు చేస్తున్న రమణానంద మహర్షి

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

గుండాల/వలిగొండ, అక్టోబర్ 24 : గుండాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2007–08 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు మంగళవారం పాచిల్లలోని హైమావతి ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి, అంబాల ఎంపీటీసీ పొన్నగాని మహేశ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు అని కొనియాడారు. అనంతరం పూర్వ ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. సోమయ్యచారి, పరమేశ్, మహేశ్, నరేశ్, గణేశ్, ప్రశాంత్, మల్లేశ్, సందీప్, నవీన్, మణిశేఖర్‌రెడ్డి, సతీశ్, మమత, శారద, రేణుక, జ్యోతి, మాధవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే వలిగొండ మండల కేంద్రంలోని వెంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 1988–89 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు మండల కేంద్రంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభాకర్, చండీదాస్, కిష్టయ్య, మంగారెడ్డి, భాస్కర్, జంగయ్య, చిన్నకిష్టయ్య, రాజు, శ్రీను, వెంకటేశం, రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వలిగొండ : సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



గుండాల : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ ఉపాధ్యాయులు, విద్యార్థులు

## స్కూటీ ఢీకొని వృద్ధురాలి మృతి

ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 24 : మండలంలోని రాయిపల్లి గ్రామంలోని ప్రధాన రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని సర్వేపల్లి గ్రామానికి చెందిన బిట్కూరి లక్ష్మమ్మ(85) రాయిపల్లి రోడ్డు వెంట నడుచుకుంటూ వెళ్తుండగా.. వలిగొండ మండలం తుర్కపల్లి గ్రామానికి చెందిన పల్సర్ జగన్నాథం తన స్కూటీతో లక్ష్మమ్మను వెనుక నుంచి ఢీకొట్టాడు. దాంతో తీవ్రంగా గాయపడిన వృద్ధురాలు అక్కడికక్కడే మృతి చెందింది. ప్రమాదంలో గాయపడిన జగన్నాథంను భువనగిరిలోని ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్న ఎస్‌ఐ నాగరాజు తెలిపారు.



## వీర్లచెరువులో అరుణకాంతులు

ఇటీవల కురిసిన వర్షాలకు నీటితో కలకలాడుతున్న మండల కేంద్రంలోని వీర్ల చెరువులో మంగళవారం అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. సూర్యాస్తమయం వేళ భానుడి అరుణకాంతులు చెరువు నీటిలో ప్రతిబింబిస్తున్న ఈ దృశ్యం చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది.

–ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 24